ప్రజాశక్తి

మంగళవారం 11 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఒంగోలు-1 వేలం కేంద్రంలో పొగాకు కొనుగోలును పరిశీలిస్తున్న అధికారులు, వ్యాపారులు

కిలో పొగాకు రూ.280

- నాలుగు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభం
- మొదటి రోజు ఆశాజనకంగా వేలం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఒంగోలు రీజియన్ పరిధిలోని నాలుగు కేంద్రాల్లో పొగాకు వేలం సోమవారం ప్రారంభమైంది. కిలో పొగాకును రూ.280 లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. మొదటి రోజు ఆశాజనకంగానే కొనుగోళ్లు కనిపించాయి. పొదిలి, కొండపి, ఒంగోలు, కందుకూరు కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లు జరిగాయి. ఈనెల 19న మిగతా కేంద్రాల్లోనూ వేలం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గతేడాది కిలో రూ.230లతో పొగాకు కొనుగోలు ప్రారంభమైంది. రాను రాను బాగా పెరిగింది. ఇపుడు మరో రూ.50 పెంచి ప్రారంభ ధర నిర్ణయించారు. వేలంలో పోటీ ఉంటే ధరలు ఇంకా పెరుగుతాయి. గతేడాది రూ.365 వరకూ చివరి నిమిషంలో ▶ 2లో

భృతి కోసం నిరీక్షణ..

- ఎన్నికల కోడ్ పేరుతో గత ఏడాది చెల్లించని వైసిపి ప్రభుత్వం
- అమలు కాని కూటమి ప్రభుత్వ హామీ
- 11 నెలలు ఎదురు చూపులు
- పూట గడవక గంగపుత్రుల అవస్థలు

పడవను ఒడ్డుకు చేర్చుతున్న మత్స్యకారులు

ప్రజాశక్తి-చీరాల

వారందరూ గంగపుత్రులు. చేపల వేటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. చేపల వేట తప్ప మరే పని తెలియదు వారికి. ప్రభుత్వం ప్రతి యేటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకూ 60 రోజుల పాటు చేపల వేటపై నిషేధం అమలు చేస్తుంది. ఆ సమయంలో వారికి మత్స్యకార భృతి అందజేస్తుంది. అయితే వేట నిషేధం ముగిసి.. నెలలు గడుస్తున్న మత్స్యకార భృతి అందక వారు అవస్థలు పడుతున్నారు. వరుస అల్ప పీడనాలతో వేట సాగక తీవ్ర ఇబ్బందులకు గురువరుతున్నారు.

ప్రభుత్వం ప్రతియేటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకూ 60 రోజుల పాటు చేపల వేటపై నిషేధం అమలు చేస్తుంది. మత్స్యకారులకు మేలో భృతి చెల్లిస్తారు. ఇప్పుడు నిషేధం ఎత్తేసి సుమారు 11 నెలలు అవుతున్నా వారి ఖాతాల్లో నగదు జమ కాలేదు.

వేట నిషేధం కారణంగా ఉపాధి కోల్పోయిన తమను ఆర్థికంగా ఆదుకోవాలన్న మత్స్య కారులు విజ్ఞప్తి మేరకు 1996లో అప్పటి టిడిపి ప్రభుత్వం గుర్తింపు కార్డు కలిగి ఉన్న ఒక్కో మత్స్యకారునికి రూ.4 వేల చొప్పున భృతి అందజేసింది. అప్పటి నుంచి ఏటా క్రమం తప్పకుండా చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు భృతి చెల్లిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారులకు రూ.10 వేలు చొప్పున భృతి అందజేసింది. అయితే రూ.10 వేలకు మరో రూ.10 వేలు కలిపి రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చింది. గత ఏడాది చేపల వేట నిషేధ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో మత్స్యకారులకు భతి అందలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీపై దష్టి సారించలేదనే ఆరోపణలు లేకపోలేదు.భృతి కోసం మత్స్యకారులు మత్స్య శాఖ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో చీరాల ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య సంబధింత మంత్రుల దష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.

310 లబ్ధిదారులు తొలగింపు

బాపట్ల జిల్లాలో రేపల్లె మండలం, లంకవాణి దిబ్బ సముద్ర తీరం నుంచి చిన్నగంజాం వరకు తీరం వరకూ సుమారు ▶ 2లో

విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం

- ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక ఇబ్బంది పడుతున్న వైనం
- యువతపోరును విజయవంతం చేయాలి
- వెలిగొండను పూర్తి చేసేది జగనే
- వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను నిలువునా మోసం చేసిందని వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అందుకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 12న యువతపోరు కార్యక్రమాన్ని చేపట్టనట్లు తెలిపారు. యువతపోరుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను పార్టీ జిల్లా కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇప్పటి వరకు రూ. 7,600 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ కేవలం రూ.700 కోట్లు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించినట్లు వివరించారు. కనీసం చెల్లించాల్సిన దాంట్లో 90 శాతం నిధులైనా బడ్జెట్‌లో కేటాయిస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేదన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ ఇవ్వనందున విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. డ్రాప్‌అవుట్స్ పెరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు చదువుల మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఉద్యోగం ఇవ్వకపోతే ప్రతినెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి చేతులెత్తేశారని వివరించారు. జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చినట్లు తెలిపారు. అందులో ఐదు కాలేజీలు పూర్తి అయ్యాయని, మరో 3 కాలేజీలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మెడికల్ కాలేజీలు అవసరం లేదని కేంద్ర ప్రభుత్వానికి లేక ఇచ్చినట్లు తెలిపారు. పర్యావసానంగా రాష్ట్రానికి వచ్చిన 12 మెడికల్ కాలేజీలు వెనక్కి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. మెడికల్ విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందున డాక్టర్ల కొరత మరింత పెరుగుతుందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రూ.12లక్షల కోట్లకు పైగా ▶ 2లో

ఏరులై పారుతున్న సారా

5లో ▶

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్
ఉపాస్ హాస్పిటల్స్ రెండవ శాఖ ప్రారంభం
ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్
పేద మరియు మధ్య తరగతి ప్రజలకు మన ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నుండి డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవలు ప్రారంభం
డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ
పేదలందరికి ఆధునిక వైద్యం
అత్యుత్తమ వైద్య సేవలు
✓కార్డియాలజీ ✓ఆర్థోపెడిక్స్ ✓జనరల్ సర్జరీ ✓న్యూరాలజీ ✓న్యూరో సర్జరీ
✓నెఫ్రాలజీ ✓అనస్థీషియా ✓పీడియాట్రిక్ సర్జరీ ✓పీడియాట్రిక్స్ ✓పాలీ ట్రామా
✓కార్డియో థొరాసిక్ సర్జరీ ✓జెనిటో యూరినరీ సర్జరీ ✓ENT (ఈ ఎన్ టీ)
24/7 అత్యవసర వైద్య సేవలు
మరింత సమాచారం కొరకు సంప్రదించండి:
7207950541 | 7207950542 7207950543
ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
నియర్ బచ్చల బాలయ్య కళ్యాణ మండపం, రైల్వే స్టేషన్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523001

భృతి కోసం నిరీక్షణ

(మొదటిపేజీతరువాయి)

30కి పైగా మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. అందులో 20 వేల మందికి పైగా మత్స్యకార భృతి పొందుతున్నారు. అడవి పాలెం, దానయ్యపేట, వాడరేవు తీరంలో ఫైబర్ ఇంజన్ బోర్డులు 514 ఉన్నాయి. తెరచాప పడవలు 84 ఉన్నాయి. పల్లెపాలెం, చిన్న బరప, పెద్ద బరప, పాకల, వాడరేవు, కొత్తఊరు, వైఎస్ఆర్ కాలనీలో మత్స్యకారులు 10 వేల మంది ఉంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ జాబితా ప్రకారం మత్స్యకార గుర్తింపు కార్డులు కలిగిన వారు 1,868 మంది ఉన్నారు. రీ సర్వే పేరుతో విద్యుత్తు 300 యూనిట్లు దాటిన వారు, కార్లు, ఏసి ఇతర ఆంక్షల పేరుతో 310 మందిని తొలగించారు. ప్రభుత్వం 1,558 లబ్ధిదారులు మాత్రమే ఉన్నారు.

రెండు భృతులు ఇచ్చి ఆదుకోవాలి

పారా ఏసుబాబు, మండల క్యాంపెయిన్ సెక్రటరీ

మత్స్యకారులకు రెండు భృతులు బకాయిఉంది. గత ఏడాదిదీ, ఈ ఏడాదిదీ రెండూ కలిపి ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ.40 వేలు చెల్లించాల్సింది. రెండు ఒకేసారి చెల్లిస్తే మత్స్యకారుల ఆర్థిక అవసరాలకు ఉపయోగపడుతుంది.

హామీ అమలు ఎప్పుడు..?

ఎరిపిల్లి రమణ, వాడరేవు మాజీ సర్పంచి

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మత్స్యకార భృతి రూ.20 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ హామీని ఇంతవరకూ అమలు చేయలేదు. గత ఏడాదికి సంబంధించిన భృతి ఇంతవరకూ ఇవ్వలేదు. మరో నెలలో వేట నిషేధ సమయం కుడా వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేల వంతున భృతి చెల్లించి ఆదుకోవాలి.

భృతి మొత్తాన్ని ఒకే సారి చెల్లించాలి

అప్పారావు, వాడరేవు సొసైటీ జాల్లర సంఘం ప్రెసిడెంట్

గత వైసిపి ప్రభుత్వం కరెంట్ బిల్లులు, ఆయిల్ కార్డులు సర్వే పేరుతో పలు రకాల ఆంక్షలు పెట్టి మత్స్యకార భృతిని తొలగించే చర్యలు చేపట్టింది. ఇది చాలా బాధాకరం. భృతిని రూ.20 వేలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మత్స్యకారులకు కొంత ఊరట నిస్తోందన్నారు. కాలయాపన చేయకుండా మత్స్యకార భృతి రూ.40 వేలును ఒకేసారి చెల్లించి మత్స్యకారులను ఆదుకోవాలన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సామాజిక ఆదర్శ మహిళా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఏకేఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఎండ్లూరు వారి ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 450 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను ట్రస్ట్ నిర్వాహకులు అట్లూరి రామారావు, మండల విద్యా శాఖ అధికారి ఎం వెంకటరెడ్డి, ఎండ్లూరు మాజీ సర్పంచ్ బి ఆర్ఎం కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏపి గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థుల సమావేశంలో ఎంఇఒ వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి స్త్రీకి విద్య అవసరమని, అందరూ పూలే దంపతులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమోద, ఎంఈఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి ఆల్‌ఫ్రెడ్, ఏపి గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు పి నాగేశ్వరరావు, ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అట్లూరి అదిశేఖర్ పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాలపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలపై అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని ఈఓఆర్‌డి టి సుధాకర్ అన్నారు. సోమవారం శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాల వద్ద పరిశీలించి అక్కడ ఎరువులను వేయటం మొదలుపెట్టారు. ప్రతిరోజూ అధికారులు వాటి పరిశీలించి శుభ్రంగా ఉంచే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వేల్పుల సింగయ్య, శీలం సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిలో పొగాకు రూ.260

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లింది. ఇక కర్నాటకలో కిలో పొగాకు రూ.300లతో ప్రారంభించారు.అక్కడ పంట తగ్గుతుందని అంచనా. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పొగాకు ధరలు భారీగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఎగుమతులకు కూడా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఈనేపథ్యంలో పొగాకుకు ఈ ఏడాది కూడా మంచి డిమాండ్ కనిపిస్తోంది. అందుకే ఆరంభంలోనే ధర కొంత ఆశాజనకంగా ఉంది. సోమవారం ఒక్కొక్క వేలం కేంద్రానికి 18 నుంచి 20బేళ్ల వరకూ తీసుకుపోయారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.278 పలికింది.నాలుగు కేంద్రాల్లో కలిపి మొత్తం 81 పొగాకు బేళ్లను కొనుగోలు చేశారు.

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది ఇడమకల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిస్టర్ నెం Q 227 ఇడమకల్లు, కొమరోలు మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేదీ 27-03-2025 గురువారం సాయంత్రం 3-00 గంటలకు సంఘ ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా – 1. సంఘమునకు సంబంధించిన లాభ,నష్టముల ఖాతా. **2.** సంఘంలో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పుల గురించి. **3.** సంఘం అఫీషియల్ పర్సన్ ఇంచార్జి గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించుట గురించి.

ఇట్లు, గొల్ల వీరప్రసాద్, అఫీషియల్ పర్సన్ ఇంచార్జి.
ది ఇడమకల్లు ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్. కొమరోలు మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది రామాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిస్టర్ నెం 0A 87 రామాపురం, రాచర్ల మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేదీ 26-03-2025 బుధవారం ఉదయం 11-00 గంటలకు సంఘ ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా – 1. సంఘమునకు సంబంధించిన లాభ,నష్టముల ఖాతా. **2.** సంఘంలో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పుల గురించి. **3.** సంఘం అఫీషియల్ పర్సన్ ఇంచార్జి గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించుట గురించి.

ఇట్లు, ఎ సత్యంఆంజనేయులు, అఫీషియల్ పర్సన్ ఇంచార్జి.
ది రామాపురం ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్. రాచర్ల మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది సంజీవరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిస్టర్ నెం Q9 సంజీవరావుపేట, గిద్దలూరు మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండా లోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేదీ 26-03-2025 బుధవారం సాయంత్రం 3-00 గంటలకు సంఘ ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా – 1. సంఘమునకు సంబంధించిన లాభ, నష్టముల ఖాతా. **2.** సంఘంలో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పుల గురించి. **3.** సంఘం అఫీషియల్ పర్సన్ ఇంచార్జి గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించుట గురించి.

ఇట్లు, ఎ సత్యంఆంజనేయులు, అఫీషియల్ పర్సన్ ఇంచార్జి.
ది సంజీవరావుపేట ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్. గిద్దలూరు మండలం.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 4/2020 ఇన్ ఓ.ఎస్. 94/2011

పిన్నిక మధుసూదనరావు ... డి. హెచ్.ఆర్

వర్సెస్

షేక్ గౌస్‌బాషా మరియు ఇతరులు ... జె.డి.ఆర్స్

టు,

జె.డి.ఆర్-3, షేక్ సాతియ, తండ్రి: లేట్ పీరుల్లా భక్షు
జె.డి.ఆర్-4, షేక్ నజియా, తండ్రి: లేట్ పీరుల్లా భక్షు
జె.డి.ఆర్-5, షేక్ సైరా, తండ్రి: లేట్ పీరుల్లా భక్షు
అందరి నివాసం: కేరాఫ్: షేక్ మాబు,
ఫైనాన్స్ వ్యాపారం,
మల్కిపురం ఖాదర్‌వలి దర్గా దగ్గర, యర్రమోతు లక్ష్మి శ్రీనివాస హాస్పటల్ వెనుక, అక్కిశెట్టి పాలెం, పొదిలి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి. నందు కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు ఇ.పి. నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా 21-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
అడ్వకేట్, మార్కాపురం

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 122/2023

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, అయినముక్కుల బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ ... వాది

వర్సెస్

1) బోయపాటి రాజయ్య,
2) బోయపాటి రాజారావు ...ప్రతివాదులు

అడ్రసు :

డి-1. బోయపాటి రాజయ్య, తండ్రి: రాజులయ్య జమ్మిదోర్నాల గ్రామం, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు దావాను వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 27-03-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వై.వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 133/2021

యక్కంటి శ్రీనివాసరెడ్డి ... వాది

వర్సెస్

బొద్దు పెద్దన్న అలియాస్ పెద్ద పెద్దన్న ... ప్రతివాది

టు,

బొద్దు పెద్దన్న అలియాస్ పెద్ద పెద్దన్న
తండ్రి: అల్లూరయ్య, ఇడుపూరు గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా నందు కోర్టు వారి ద్వారా మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొనకుండా కాలాయాపన చేసియున్నారు. కావున ఘనమైన కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 20-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

కె.ఎల్.రాజు
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు : బాపట్ల.
OS.No.333/2012

బిట్వీన్:

మంతి తోమాస్ మహిపాల్ మరియు ఇతరులు ...వాదులు

అండ్

1. మంతి తియోఫిలాస్
2. గుంటూరునీలాంబరం ...ప్రతివాదులు

TO

D2 – గుంటూరు నీలాంబరం, తండ్రి ఇస్సాకు, క్రిస్టియస్, కిమ్మిందపాలెం గ్రామము, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.

ఈ నెంబరు దావాలో వాదులు అయిన మంతి తోమాస్ మహిపాల్ మరియు ఇతరులు అనువారు, మీ పై ఓ.ఎస్.నెం. 333/2012 దావాను దావా ఆస్తికి యజమానులుగా ప్రకటించమని పై కోర్టు వారి యందు దాఖలు చేసి ఉన్నారు. శ్రీ కోర్టు వారు రెండవ ప్రతివాది అయిన మీకు సమన్సు పంపించినను సదరు కోర్టు వారి సమన్సు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలసినదిగా ఆదేశించియున్నారు. కావున మీరు ది.02-04-2025న ఉదయం 10:30 గంటలకుశ్రీ కోర్టువారిఎదుటస్వయముగా కానీ, లేదా ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు అయ్యి మీ యొక్క అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగ తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది:02-04-2025

ఇట్లు
తలకాయల విజయ కుమార్,
వాదుల తరుపు అడ్వకేట్,
బాపట్ల, బాపట్ల జిల్లా.

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 43/2022

సయ్యద్ జలీల్ వగైరాలు ...వాదులు

Vs

షేక్ సుజాత వగైరాలు ...ప్రతివాదులు

దావా సమను

To

D4: పఠాన్ మస్తాన్ వలి S/o. ఖాదర్ వలీ పీర్ల చావిడి వీధి, మార్టూరు, బాపట్ల జిల్లా.

వాదులు మార్టూరు గ్రామములోని సర్వేనెంబర్ 577 &578 A, A 1లోని AC 0.0 3.1/2 సెంట్లు ఆస్తి విషయమై దావా దాఖలు చేయగా తమ హక్కు మీతో పాటు నిర్ధారణ చేయమని కోరుచూ దావాలోని 1మరియు 2 ప్రతివాదులపై పరిహారము కోరుచూ దావా దాఖలు మీ నోటీసు నిమిత్తం 12.3.2025 వ తేదికి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10.30 ని॥లకు స్వయముగా హాజరై మీ అభ్యంతరములు తెలుపకోరుచున్నాము. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

అద్దంకి : ఇట్లు
తేది: 09.3.2025 వెలగపూడి సుబ్రహ్మణ్యం
వాదులు తరపు న్యాయవాది,
అద్దంకి, బాపట్ల జిల్లా.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 618/2024

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, అయినముక్కుల బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ ... వాది

వర్సెస్

గొలమారి పెద్ద అంజనేయరెడ్డి (చనిపోయినందున వారసులు) గొలమారి మల్లికార్జునరెడ్డి వగైరాలు ... ప్రతివాదులు

అడ్రసు :

గొలమారి పెద్ద అంజనేయరెడ్డి
(చనిపోయినందున వారసులు)
1) గొలమారి మల్లికార్జునరెడ్డి ,
తండ్రి: లేట్ పెద్ద అంజనేయరెడ్డి
2) గొలమారి ఈశ్వరరెడ్డి,
తండ్రి: లేట్ పెద్ద అంజనేయరెడ్డి
1,2లు యడవల్లి గ్రామం మరియు పోస్టు, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.
చిట్యాల లక్ష్మిరెడ్డి (చనిపోయినందున వారసులు)
3) చిట్యాల పుష్పావతి, తండ్రి: లేట్ లక్ష్మిరెడ్డి
4) చిట్యాల చంద్రశేఖరరెడ్డి, తండ్రి: లేట్ లక్ష్మిరెడ్డి
5) చిట్యాల సాయిరెడ్డి, తండ్రి: లక్ష్మిరెడ్డి
3 నుండి 5 అయినముక్కుల గ్రామం, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు దావాను వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 20-03-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వై.వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

సావిత్రిబాయి ఫూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి కార్యక్రమాన్ని ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 128వ జయంతి కార్యక్రమాన్ని ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక సభ్యులు సోమవారం సింగరకొండ రోడ్డులోని చైతన్య బధిరుల పాఠశాలలో బధిర పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆడపిల్లలను బడిలోకి అనుమతించని రోజులలో సావిత్రిబాయి పూలే తన భర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే ఇంటిలోనే చదువుకొని ఇతర బాలికలకు చదువు చెప్పే ఉపాధ్యాయురాలుగా ఎది గారన్నారు. దాదాపు 32 పాఠశాలలు స్థాపించి మహిళల విద్యకు పాటుపడి ఎంతో మందిని తీర్చిదిద్దిన మహనుభావురాలు అన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించి, బాల్యవివాహాలను వ్యతిరేకించి సతీసహగమనాన్ని వ్యతిరేకించి అనేక సంస్కరణలకు బాటలువేసిన ఆమె నేటి తరానికి ఆదర్శప్రాయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కా కాంతారావు, ఐక్యవేదిక ట్రెజరర్ చెరుపల్లి నాగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు రిద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చెన్నుపాటి రామాంజనేయులు, కోటేశ్వరరావు, పాల్గొని ప్రసంగించారు. అలాగే నర్రావారి పాలెం నాయకులు మోరసాని సుబ్బారావు, పాఠశాల చైర్మన్ పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపల్ పెద్దినేని సురేంద్రబాబు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో చదువులతల్లి మహాత్మా సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, ఈవోపీఆర్అండ్ ఆర్డీ ఊహారాణి, ఏటీఏ శ్రీమన్నారాయణ, ఏపీఏ శివపార్వతి, ఏవో జలజలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మొదటి తరం సంఘసంస్కర్త, ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, యానిమేటర్లు ఉన్నారు.

చీరాల: మహిళా విద్యకు బాటలు వేసి, వారి హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. సోమవారం చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం చీరాల గర్ల్స్ హైస్కూల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి చదువుతున్న బాలికలకు రూ.5 వేలు విలువైన పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, బిస్కెట్ ప్యాకెట్లు హెడ్ మాస్టర్ తవ్వ కృష్ణమోహన్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్, పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, దరియా సాహెబ్, డి.వి.సురేష్, రామబ్రహ్మం, శివాంజనేయ ప్రసాద్, డా.బాబూరావు, వీరాంజనేయులు, ఉపాధ్యాయులు, హైమవతి, శ్రీదేవి, ప్రభాకరరావు, కృష్ణారెడ్డి, జయచంద్రబాబు, బాలికలు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రక్షించిన ఎస్ఐ

ప్రజాశక్తి-రాచర్ల

కంభం మండలానికి చెందిన ఓవ్యక్తి ఆత్మహ త్య చేసుకోబోతున్నట్లు పోలీసులకు సదరు వ్యక్తి కుటుంబసభ్యులు సమాచారం ఇచ్చారు. కంభం పోలీసులు ఆత్మహత్యకు సిద్ధమైన వ్యక్తి ఆచూకీ వెదకగా రాచర్ల పోలీసు స్టేషను పరిధిలో ఉన్నట్లు సాంకేతిక సమాచారం లభించటంతో రాచర్ల పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ కోటేశ్వరరావు లొకేషన్ ట్రేస్ చేస్తూ బేస్తవారిపేట మండలం జేబి కృష్ణాపురం దగ్గర రైల్వే ట్రాక్‌పై ఉన్న వ్యక్తిని రక్షించి అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆత్మహత్యను నివారించి సదరు వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆత్మహత్యయత్నం నుంచి కాపాడిన రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావుకు కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.

వెంకటేశ్వర్లుకు నివాళులర్పిస్తున్న షేక్ మాబు

వెంకటేశ్వర్లు మృతికి సంతాపం

ప్రజాశక్తి-అద్దంకి

ప్రజాశక్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ బి.విజయ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. వెంకటేశ్వర్లు పశు వైద్య శాఖలో ఉద్యోగం చేసి పదవీ విరమణ చేశారు. ఈయన పని చేసిన ప్రాంతంలో ప్రజల మన్ననలు పొందారు. వెంకటేశ్వర్లుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగళవారం ఉదయం అంతిమయాత్ర కొనసాగున్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వర్లు మృతి చెందిన సమాచారం తెలియడంతో సిపిఎం, సిఐటియు నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు సంతాపం

వెంకటేశ్వర్లు మృతదేహానికి సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిఐటియు నాయకులు కంకణాల ఆంజనేయులు, మండల సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్మికులు యూనియన్ నాయకులు పారిశుద్ధ్య కార్మికులు ఘన నివాళులర్పించారు.

అశోక్ బాబుపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-వేమూరు

కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరికూట అశోక్ బాబు చేసిన ధర్నాపై నమోదైన కేసు సోమవారం పొదిలి కోర్టులో కొట్టివేసినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. మద్రిపూడి మండలంలో రైతులతో కలిసి అశోక్ బాబు మద్దతు ధర కోసం డిమాండ్ చేయగా పోలీసులు నమోదు చేశారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - చీరాల

అర్హులైన పేదలందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలానీ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో జిలానీ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రీతం, సమర్, అబ్దుల్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బైక్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అద్దంకి

అతివేగంగా వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కలవకూరులో జరిగింది. కలవకూరుకు చెందిన అత్తోటి బాల సుందరం (60) వ్యక్తిగత పనులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తున్న సమయంలో ఆర్టీసీ అవుట్‌గేట్ ఎదురుగా వెనుక నుండి లారీ ఢీకొంది. ఎస్ఐ రవితేజ ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అప్పులు చేశారని గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రచారం చేశారని తెలిపారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో గత ప్రభుత్వం చేసిన అప్పు రూ.6.31 లక్షల కోట్లు అని నివేదికలు ఇచ్చారని తెలిపారు. అందులో 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేసిన అప్పులే రూ.3 లక్షల కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. జగన్ అప్పులు తెచ్చినా ఆడబ్బును వివిధ పథకాల ద్వారా ప్రజలకు అందజేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సుమారు 1లక్ష కోట్ల రూపాయలు అప్పులు చేశారని, ఆడబ్బు దేనికి ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది వైఎస్.రాజశేఖరరెడ్డి అని, పనులు దాదాపు పూర్తి చేసింది జగన్‌మోహన్‌రెడ్డి అని వివరించారు. రెండు టెన్నల్స్ నిర్మాణం కూడా వైసిపి హ యాంలోనే పూర్తి అయ్యాయని తెలిపారు. మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చి ఉంటే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి, పనులు పూర్తి చేసి ఈపాటికి ప్రజలకు నీరు ఇచ్చేవారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెలిగొండ ప్రాజెక్టు పనులు సెంటీమీటరు కూడా జరగలేదని ఎద్దేవ చేశారు. ఇటీవల బడ్జెట్‌లో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.600 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఎప్పటికైనా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసేది జగన్‌మోహన్ రెడ్డేనని వివరించారు. తాము ప్రతిపక్ష హోదా అడుగుతున్నది అసెంబ్లీలో ప్రజా సమస్యల ప్రస్తావనకు ఎక్కువ సమయం ఇస్తారన్న ఉద్దేశంతోనే అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదా లేనందున అసెంబ్లీలో తాము మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వడం లేదన్నారు. ఈనెల 12న నిర్వహిస్తున్న యువత పోరు, అదే రోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. విలేకర్ల సమా వేశంలో జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, వైసిపి రాష్ట్ర నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, కెవి.రమణారెడ్డి, వై.వెంకటేశ్వర రావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కుప్పం ప్రసాద్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పల్నాటి రవీంద్రారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, ఒంగోలు కార్పొరేషన్ కార్పొ రేటర్ ఇమ్రాన్ ఖాన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వృద్ధురాలికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - చీరాల

దీపం అంటుకొని వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన చీరాల మండలం జాండ్రపేటలో సోమ వారం రాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు.. జాండ్రపేట మసీదు వద్ద అక్కాయిపాలెం రోడ్డులో నివాసం ఉంటున్న బండారు వెంకట శేషారత్నం అనే వృద్ధురాలు తన ఇంట్లో దీపారాధన కోసం వెలిగించిన దీపంకు ప్రమాదవశాత్తు ఆమె చీర తగలటంతో నిప్పు అంటుకుంది. ఆమె ఇంట్లో ఆ సమయంలో ఎవరూ లేకపోవటం ఆమె ఒక్కసారిగా పెద్దగా కేకలు వేయటంతో పక్కన కుటుంబ సభ్యులు వచ్చేసరికి ఆపస్మారక స్థితిలో చేరుకుంది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించటంతో ఆమెను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

జనరల్ నోటీసు

శ్రీయుత ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P. నెం.3/2025

మాటూరి కళ్యాణి ...పిటిషనరు

వర్సెస్

Nil ...రెస్పాండెంటు

యిందు మూలముగా యావన్మందికి తెలియ చేయుట ఏమనగా పై నెంబరున పిటిషనరు అయిన మాటూరి కళ్యాణికి తన మైనరు కుమార్తె అయిన మాటూరి రజని నాయుడు, కుమారుడు మాటూరి జస్వంత్ నాయుడు గార్లకు పిటిషను షెడ్యూలు ఆస్థిలో వారికి గల 2/3 వంతు వాటా ఆస్థిని విక్రయించి వచ్చిన మొత్తమును కోర్టులో డిపాజిట్ చేయు షరతులతో పిటిషను షెడ్యూలు ఆస్థులను విక్రయించుటకు పర్మిషన్ యిప్పించమని కోరుచూ పిటిషను దాఖలు చేసియున్నారు.

సదరు విషయమై ఎవరికైన ఎట్టి ఆక్షేపణలు వున్నయెడల తేది 24-03-2025దిన ఉదయం 10 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలసినది యీ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయడమైనది.

1. మాటూరి కళ్యాణి, 2. మాటూరి రజని నాయుడు, 3. మాటూరి జశ్వంత్ నాయుడు. గారల వాటాలకు రాబడిన ఆస్తుల వివరములు,

1వ అయిటం :- ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ లో చేరిన ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం.168/3 రు లోని వెంకటేశ్వర నగర్ ఏరియాలోని డోర్ నెం.5-146(1) రు, అసెస్ మెంట్ నెం. 1035015487రు, వాటర్ కన్స్యూమర్ నెం. 1035008241 రు, కరెంట్ మీటర్ సర్వీస్ నెంబర్ 4353405026277 రు 4353405026278 రు, 4353405094436 రు, 4353405094437 ర్లు గా గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ లో గల నాలుగు పోర్షన్లుగా నిర్మించిన ఆర్.సి.సి.కట్టుబడి బిల్డింగు యీ హద్దులలోని 2159 చ.అ.లు లేదా 29 గదుల 71 చ.అ.లు లేక 241.59 చ.గ.లు లేక 202 చ.మీ.లు స్థలమున్నూ యిందులో నిర్మించిన ఆర్.సి.సి.బిల్డింగులో తూర్పువైపున సమిష్టిన మా వాటాలకు రాబడిన భాగం గ్రౌండ్ ఫ్లోర్ లోని యస్.సి.నెం 4353405026277 రుగా గల తూర్పువైపున ఆర్.సి.సి.కట్టుబడి ఆస్థికి హద్దులు.

తూర్పు: బనగానపల్లె మద్దిలేటి గారి ఆస్థి.
దక్షిణం : రోడ్డు.
పడమర : గ్రౌండ్ ఫ్లోర్ లో యీ రోజున ఎ-షెడ్యూలు వాటాకు రాబడిన ఆస్థి.
ఉత్తరం : ప్రభాకరం రామనాధం సుబ్బారావు గార్ల ఆస్థి.

యీ హద్దులలోని 539.3/4 చ.ఆ.లేదా 7 గదుల 35.3/4 చ.ఆ.లు లేదా 59.97 చ.గ.లు లేదా 50.14 చ.మీ.లు మరియు యీ కట్టుబడికి అమర్చిన తలుపులు ద్వారబంధరములు, కరెంట్ ఫిట్టింగులు, యావత్ విశిష్ట సామానులు, సమస్త ఈజ్ మెంట్ హక్కులతో ఈ ఆస్థికి అనాదిగా ఉండియున్న నీరు, మురుగు నీరు పారుదల, రాకపోకల మార్గపు హక్కులతో సహా.

2వ అయిటం:- ప్రకాశం జిల్లా, ఒంగోలు స.రి.యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన ముక్తినూతలపాడు గ్రామం సర్వే నెం. 202రు దరిమిలా సబ్ డివిజన్ కాబడిన సర్వేనెం.202/1 రులోని ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : దేవళ్ళ సత్యవతమ్మ, బత్తిన మాలకొండయ్య,నూండ్ల హరిబాబు వగైరాల భూమి.
దక్షిణం : యీ రోజున మనలో సి-షెడ్యూలు వాటాకి రాబడిన ఆస్థి.
పడమర : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.
ఉత్తరం : పాపనబోయిన సుమన్ గారి ఆస్థి.

యీ హద్దులలోని 2520 చ.అ.లు లేదా 35 గదులు లేక 280 చ.గ.లు లేక 231.11 చ.మీ.లు విస్థీర్ణము గల ఖాళీ స్థలములో మా వాటాలకు రాబడిన భాగం 630 చ.అ.లు లేక 8గదుల 54 చ.అ.లు లేక 70 చ.గ.లు లేక 58. 52 చ.మీ.లు గల ఖాళీ స్థలమున్నూ యీ ఆస్థికి అనాదిగా ఉండియున్న రాకపోకల మార్గపు హక్కులతో సహా.

3వ అయిటం:- ప్రకాశం జిల్లా, ఒంగోలు స.రి.యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన మంగమూరు డొంకలోని ఆర్.టి.సి. కాలని లోని సర్వే నెం.271,272,273 ర్లు లోని ప్లాను దాఖలా ప్లాటు నెం.92రు ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : 20 అడుగుల వెడల్పు గల రోడ్డు.
దక్షిణం : మాటూరి శ్రీనివాసరావువాటాకిరాబడినఆస్థి.
పడమర : చాకిరి వెంకటస్వామి భూమి,
ఉత్తరం : కుర్రా లలిత గారి ఆస్థి.

యీ హద్దులలోని 2500 చ.అ.లు లేదా 34 గదుల 52 చ.అ.లు లేక 277.77 చ.గ.లు లేక 232.25 చ.మీ.లు విస్థీర్ణము గల ఖాళీ స్థలములో మా వాటాలకు రాబడిన భాగం 625 చ.అ.లు లేక 8 గదుల 49 చ.అ.లు లేక 69.44 చ.గ.లు లేక 58.06 చ.మీ.లు గల ఖాళీ స్థలమున్నూ, యీ ఆస్థికి అనాదిగా ఉండియున్న రాక పోకల మార్గపు హక్కులతో సహా,

4వ అయిటం: ప్రకాశం జిల్లా, కంభం సబ్.డి.యిలాకా, బేస్తవారిపేట పంచాయితీలోని పాపాయిపల్లె గ్రామ సర్వే నెం.46 రులోని ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : మోటపోతుల బాలవెంకటేశ్వర్లు గారి భూమి.
దక్షిణం : 19 అడుగుల రోడ్డు.
పడమర : యీ రోజున మనలో సి-షెడ్యూలు వాటాకు రాబడిన ఆస్తి.
ఉత్తరం : 3 అడుగుల రస్తా.

యీ హద్దులలోని 966 చ.అ.లు లేక 13 గదుల 30 చ.అ.లు లేక 107.33 చ.గ.లు లేక 89.74 చ.మీ.లు విస్థీర్ణము గల ఖాళీ స్థలములో మా వాటాలకు రాబడిన 1/4 వంతు భాగం 241.1/2 చ .అ. లు లేక 3 గదుల 25.1/2 చ.అ.లు లేక 26.83 చ.గ.లు లేక 22.43 చ.మీ.లు గల ఖాళీ స్థలమున్నూ, యీ ఆస్థికి అనాదిగా ఉండియున్న రాక పోకల మార్గపు హక్కులతో సహా.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 10.03.2025

ఇట్లు
చుండూరి వెంకట్రావు
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో చేపట్టిన ధర్నాకు మద్దతుగా సోమవారం భట్టిప్రోలు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 1972 గ్రాడ్యుటీ చట్ట ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగాగా మార్చాలని, ఏడు సంవత్సరాల నుంచి బకాయిలు ఉన్న టిఎ, డిఎ బిల్లులను వెంటనే ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి.సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడీలు 42 రోజులు పాటు సమ్మె చేస్తే అంగన్వాడీలను చర్చలకు పిలిచి కొన్నిటిని రాతపూర్వకంగా ఒప్పందం చేసుకొని అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాడు ప్రతిపక్షంలో ఉండి అంగన్‌వాడీలు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని, ఈ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించని పక్షంలో మా ప్రభుత్వం వచ్చి వెంటనే పరిష్కరిస్తుందని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కానీ టీడీపీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా పట్టించుకోకపోవటంతో మహాధర్నా చేయవలసి వచ్చిందన్నారు. వెంటనే గత ప్రభుత్వంతో చేసుకున్న రాతపూర్వక ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ఇస్తామని తీసుకొచ్చిన జీవో మోసపూరితమైందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, 1972 గ్రాడ్యుటీ చట్టం ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఆందోళన భవిష్యత్తులో మరింత ఉధృతం అవుతుందన్నారు. ఈ నిరసనకు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఈ మనోజ్ కుమార్, కౌలు రైతు సంఘం నాయకులు గోళ్ళ నాగరాజు, చేనేత కార్మిక సంఘం నాయకులు మొరుగుడు సత్యనారాయణ మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ భట్టిప్రోలు మండల నాయకులు రమాదేవి, చెల్లమ్మ రూపా రాణి, సూర్యలక్ష్మి, మమత, రజిత, పుష్పలత, రత్న కుమారి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నోటీసుల పేరుతో బెదిరించటం దుర్మార్గం

అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్

ప్రజాశక్తి - చీరాల

రేఖ ఎలిజబెత్

వేతనాల పెంపు కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు విజయవాడ ధర్నాకు వెళ్తే అరెస్టులు చేస్తారని.. వెళ్లొద్దని పోలీసుల లాగా అధికారులు వ్యవహారిస్తూ కార్యకర్తలను బెదిరించడం దుర్మార్గమని, మా వేతనాలు పెరిగే వరకు పోరాటం ఆగదని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ అన్నారు. సోమవారం విజయవాడ మహా ధర్నా పిలుపులో భాగంగా ధర్నా కార్యక్రమానికి ఆమె హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విధులకు హాజరు కాకపోతే ఉద్యోగం పోతుంది అని భయాందోళనకు గురించేయటం ఎంతవరకు సమంజసం అన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు కూడా పెంచాలన్నారు. మా సమస్యలు అర్థం చేసుకొని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేతనాలు ప్రకటిస్తే సంతోషిస్తామన్నారు. ఇచ్చిన వాగ్దానాలు పక్కన పెట్టి గ్రాడ్యుటీ ఇస్తున్నామని, అది తీసుకొని ధర్నా చేయొద్దు అని చెప్పటం సరికాదు అన్నారు. అధికారులు ఇప్పటికైనా తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని పందిళ్ళపల్లి హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం ఎం.శేఖరరావు అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు నేటి సమాజం, వివిధ రంగాల అభివృద్ధిలో మహిళల పాత్రను వివరించారు. విద్యార్థులు తమ టీచర్లపై పూల వాన కురిపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, విఎల్ నరసింహం, ఎద్దు రత్నం, తోట వెంకటేశ్వర్లు, కొండేపి హరీష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేక విమర్శలా..!

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎవరు ఏమి చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని, సమస్యలు పరిష్కరించలేక ప్రతిపక్షంపై విమర్శలు చేస్తున్నారని ఒక్కో బ్రాందీ షాపు నుంచి నెలకు రూ.50 వేలు లంచం తీసుకోవడం నిజం కాదా? ఇసుక, బియ్యం, మట్టి, కాంట్రాక్టు పనుల్లో కమీషన్ తీసుకుంటుంది ఎవరో తెలియదా అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అరుణాబాయి, రాములు నాయక్, గంటా వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'యువత పోరు'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

కూటమి ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందని, బాధితులకు అండగా నిలబడేందుకు ఈ నెల 12వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద తలపెట్టిన 'యువత పోరు' పేరుతో నిరసన గళం జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకటరాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక వైసిపి కార్యాలయంలో యువత పోరు పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. అనంతరం అన్నా రాంబాబు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలేనని ఇప్పుడు రుజువు అవుతోందన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో వైసిపి పట్టణ కన్వీనర్ షేక్ ఇస్మాయిల్, ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీర్జా షంషీర్‌అలీబేగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా నాయకురాలు కంది ప్రమీలారెడ్డి పాల్గొన్నారు.

బీచ్‌ల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

పర్యాటక రంగంగా ఉన్న రామాపురం బీచ్‌లలో త్రాగు నీరు, విద్యుత్ సబ్ స్టేషన్, బాపట్ల సూర్యలంక వరకు కనెక్టివిటీ రోడ్డు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తే అభివృద్ధితో పాటు ఆదాయం కుడా పెరుగుతుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీచ్ అభివృద్ధిపై ఎలాంటి దృష్టి సారించలేదన్నారు. కనీసం క్లీన్ చేసిన దాఖలాలు కుడా లేవని, బయట నుంచి ఎవరైనా చీరాల బీచ్‌కు వస్తే తిరిగి వెళ్తారో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక బీచ్‌లో స్విమర్స్ ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. రామాపురం బీచ్‌లో విద్యుత్ సబ్ స్టేషన్‌తో పాటు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రస్తుతం ఈపూరుపాలెం నుంచి మానిటరింగ్ చేయటం కష్టంగా ఉందన్నారు. అక్కడ సమస్యను ఆయన మంత్రి దృష్టి తెచ్చారు. ఈ పాటికే ఒంగోలు నుంచి కట్టపూడి వరకు 216 జాతీయ రహదారి ఉందని ప్రస్తుతం పిడుగురాళ్ళ నుంచి వాడరేవు వరకు హైవే నిర్మాణం జరుగుతుందన్నారు. అయితే ప్రధానంగా చీరాల, రామాపురం నుంచి బాపట్ల సూర్యాలంక వరకు ఈ రహదారికి అనుసంధానం చేస్తూ కనెక్టివిటీ రోడ్డు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధితో పాటు ఆదాయం, ఉపాధి కుడా లభిస్తుంది అన్నారు. బ్లూ ఫ్లాగ్ కిందకు రావాలంటే సదుపాయాలు ఉండాలన్నారు. ఈ సదుపాయాలు కల్పిస్తే చీరాల, బాపట్ల మంచి టూరిస్ట్ ప్రాంతం అవుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతాలకు తెలంగాణ, రాయలసీమ, దూరప్రాంతాల నుంచి పర్యటకులు వస్తున్నారని, ప్రభుత్వం పూర్తిగా మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు.

అర్జీలు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

అర్జీలను పరిష్కరించాలి:ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె

ప్రజా సమస్యలపై వస్తున్న అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవో ఎన్.రామలక్ష్మి ఆదేశించారు. స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి నాలుగు దరఖాస్తులు నమోదయ్యాయి. అనంతరం పెండింగ్‌లో ఉన్న అర్జీలు, రెవెన్యూ, రీసర్వే దరఖాస్తుల గురించి ఆరా తీశారు.

బాపట్లలో అవయవదానం

బ్రెయిన్ డెడ్ మహిళ కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు సేకరించిన వైద్యులు

ప్రభుత్వ లాంఛనాలతో వరలక్ష్మి అంత్యక్రియలు

ప్రజాశక్తి-బాపట్ల

వరలక్ష్మి (ఫైల్)

మరణంలోనూ ముగ్గురికి అవయవ దానం చేసి ప్రాణం పోసిన ప్రాణదాత కోపనాతి వరలక్ష్మి (45) అంత్యక్రియలు బాపట్ల వివేకానంద కాలనీలో సోమవారం అధికార లాంఛనాలతో జరిగాయి. మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వరలక్ష్మిని ఈనెల 6న కుటుంబ సభ్యులు గుంటూరులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. వైద్య సేవలందిస్తున్నప్పటికీ ఆమె ఆరోగ్యం సహకరించకపోవడంతో వైద్యులు ఆమెకు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. ఏపీ జీవన్‌దాన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించడంతో వారు అంగీకరించారు. దీంతో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కిమ్స్ అసుపత్రికి ఊపిరితిత్తులు, గుంటూరు ఆస్టర్ రమేష్ అసుపత్రికి కిడ్నీ, లివర్‌ను దానం చేశారు. జీవన్మృతురాలైన వరలక్ష్మి అవయవదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ముగ్గురికి ప్రాణం పోశారు. ఊపిరితిత్తులను గ్రీన్ ఛానల్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి తరలించి అక్కడి నుంచి హైదరాబాద్ పంపారు.

అంత్యక్రియలకు హాజరైన బాపట్ల ఆర్‌డీవో గ్లోరియా మాట్లాడుతూ ఆమె భర్త వీర కుమార్, మామయ్య నరసింహారావు ఉదాత్తమమైన నిర్ణయం తీసుకుని, ఆమెను చిరంజీవిని చేశారన్నారు. వరలక్ష్మిని ఆదర్శంగా తీసుకుని, బ్రెయిన్ డెడ్ సంభవించిన పరిస్థితుల్లో అవయవదానానికి ముందుకు రావాలన్నారు. అవయవ దానానికి అంగీకరించిన వరలక్ష్మి భర్త వీరకుమార్‌ను ఆర్డీవో పి.గ్లోరియా అభినందించారు. వరలక్ష్మి అంత్యక్రియలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.విజయమ్మ, తహశీల్దార్ షేక్ సలీమా, బాపట్ల జిల్లా శరీర, అవయవ దాతల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, సభ్యులు యాజలి భాస్కరరావు, యుటిఎఫ్ నాయకులు జడ వినయ్ కుమార్, ఎంఎస్ఎస్ భారతి, ఉదయకుమారి, నూతలపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు

వాలీబాల్ పోటీల్లో 'సెయింట్ ఆన్స్' సత్తా

ప్రజాశక్తి-వేటపాలెం

వాలీబాల్ జట్టుతో కళాశాల సిబ్బంది

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల జట్టు విజేతలుగా నిలిచారు. ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గుంటూరు ఆధ్వర్యంలో జాతీయ స్థాయి యూత్ పెస్టివల్‌లో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తమ కళాశాల జట్టు సత్తా చాటి విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సోమవారం తెలిపారు. విజేత జట్టు రూ.10 వేలు నగదు బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, జి.వి.ఆర్. తేజా రెడ్డి, కె.ఆంద్రూస్, జి. మైకేల్, కె.డాని, కె.సాయి కుమార్, ఎం.రెంవంత్, వెంకట మణి కుమార్ పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, సి.సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్) వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని జట్టుకు అభినందనలు తెలియజేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-రేపల్లె

కుట్టు మిషన్‌లో శిక్షణ పొందేందుకు ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరము బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా బీసీ కాపు, ఈడబ్ల్యూఎస్ కులాలైన కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ పేద మహిళలకు ప్రభుత్వం టైలరింగ్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 75 శాతం హజరుతో శిక్షణ కాలం పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్లు అందజేస్తారని తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరముల మధ్య ఉన్న వారు ఈ నెల 31 వరకు సంబంధిత సచివాలయములలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. శిక్షణ పట్టణంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అధికారులు బాధ్యతతో పనిచేయండి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, డిఆర్ఒ చిన ఓబులేసు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీని ఆడిటింగ్ చేస్తున్నామన్నారు. అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తామన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయితే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 237 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను ప్రజలు సంతప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వారం లోపు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ పంటల కోతలు పూర్తయినందున జిల్లాలో నీటి పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పి4 సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. హౌస్ హోల్డ్ సర్వే డేటా మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా వెంటనే అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సర్వేల నమోదులో వేటపాలెం మండలం వెనుకబడి ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ ,దాతల, ప్రజల భాగస్వామ్యం పి4తో ప్రతి ఇంటికి అభివద్ధి జీవితానికి ప్రగతి అనే వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఏరులై పారుతున్న సారా

- గుట్టు చప్పుడు కాకుండా తయారీ
- కొందరికి కాసులు..
  మరికొందరికి వ్యాధులు..
- పట్టించుకోని అధికారులు
- బానిసలవుతున్న యువత
- కనిపించని నవోదయం 2.0

నాటు సారా తయారు చేసే బట్టీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో సారా ఏరులై పారుతోంది. యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతరం మండలాల పరిధిలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని లోతట్టు గ్రామాల్లో సారా తయారీ యథేచ్చగా సాగుతోంది. సారా పశ్చిమ ప్రాంత గిరిజన జీవితాలను బుగ్గి చేస్తోంది. గిరిజనులు సారాకు బానిసై క్షయవ్యాధి బారిన పడుతున్నారు.

యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో నాటు సారా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. సారా కారణంగా కొన్ని కుటుంబాలు చితికిపోతున్నాయి. గిరిజనులు సారా తాగి సరైన ఆహారం లేక క్షయ బారినపడి మరణిస్తున్నారు. ఓ వ్యక్తి నాటుసారా దాహం ఎక్కువై చనిపోయాడు. గత కొంతకాలం క్రితం దద్దనాల, అల్లిపాలెం, గాంధీనగర్, చెన్నపాలెంకు చెందిన భూమని వెంకటయ్య, వెంకటేశం సారా తాగి మృత్యువాత పడ్డారు. నల్లమల గిరిజన కుటుంబాలు ఎక్కువగా సారా తాగడం వల్ల మరణిస్తున్నట్లు అధికారులే వెల్లడిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఇదే అదునుగా భావించిన తయారీదారులు తమ వ్యాపారాన్ని మూడు బట్టీలు ఆరు పీపాలు అన్న చందంగా నిర్వహిస్తున్నారు.

గుట్టు చప్పుడు కాకుండా ..

ఈ ప్రాంతం గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సరిహద్దు కావడంతో ఇక్కడ తయారు చేసిన సారాను ఎక్కువగా గుంటూరు జిల్లాకు తరలిస్తున్నారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లోని సుమారు పదిహేను గ్రామాల్లో సారా పెద్దఎత్తున తయారు చేస్తున్నారు. వారి సారా తయారీ కోసం లోతట్టు ప్రాంతాల్లో బట్టీలను ఏర్పాటు చేసుకొంటున్నారు. తయారీకి కావలసిన కుండలు, రమ్ములు, కుల్లిపోయిన అరటికాయలు, నల్లబెల్లం తదితర వస్తువులను యర్రగొండపాలెం నుంచి తెచ్చుకొంటున్నారు. గతంలో ఇలా తరలిస్తుంటే యర్రగొండపాలెంలో ఎక్సైజ్ సిబ్బంది నిఘా పెట్టి వారిని పట్టుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దీంతో సారా తయారీకి కావాల్సిన వస్తువులను పట్టపగలే తీసుకొని వెళుతున్నారు.

జోరుగా తయారీ

యర్రగొండపాలెం మండల పరిధిలోని గంజివారిపల్లె, అంకమ్మగూడెం, కొలుకుల, వీరభద్రాపురం, గాంధీనగర్, పుల్లలచెరువు మండలంలోని పిఆర్‌సి తాండ, నరజాముల తాండా, మర్రివేముల, అక్కపాలెం, ముటుకుల, త్రిపురాంతకం మండలంలోని సంగం తాండాలో నాటుసారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రహదారి వెంబడి చెట్ల మధ్య రెండు లీటర్ల ప్లాస్టిక్ సీసాలు, అయిదు లీటర్ల క్యాన్లను మహిళలు సారా విక్రయిస్తున్నారు. ఈ మూడు మండలాల పరిధిలో రోజుకు అయిదు వందల లీటర్ల మేరకు సారా రహస్యంగా అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. పుల్లలచెరువు మండలం నుంచి రాత్రి పూట ప్రతి రోజూ మాచర్ల, వినుకొండ ప్రాంతాలకు 200 లీటర్ల సారాను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం కొందరిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. క్యాన్ల ద్వారా, ప్యాకెట్ల రూపంలో రవాణా చేస్తున్నారు. కొందరు బైకులపై సారా తరలిస్తున్నారు

అధికారులు నామ మాత్రపు దాడులు

యర్రగొండపాలెం నుంచి ప్రతి రోజూ 150 మంది మంది లారీలు, ఆటోల ద్వారా మాచర్ల రహదారిలోని తాండాలకు వెళ్ళి మద్యం తాగుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. పేరుకు ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగా దాడులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్రాందీ షాపులో మద్యం తాగాలంటే రూ.300 అవసరమవుతుంది. అదే సారా అయితే రూ.100 పీకల దాకా తాగవచ్చు. సెలైన్ బాటిల్ నిండా రూ.100 విక్రయిస్తున్నారు. దీంతో సారా తాగుతున్నారు. నిషా ఎక్కువై రోడ్ల వెంటే పడిపోయి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు.

ఘాటు కోసం యూరియా..

సారా తయారీలో అరటి కాయలు, యాలుకలు, నల్లబెల్లంతో పాటు కొన్ని రకాల దినుసులు వేసి తయారు చేస్తే అది మంచి రుచిగా ఉంటుందని, వాటిని తగిన మోతాదులో సేవిస్తే ఆరోగ్యమని పలువురు వృద్ధులు చెబుతున్నారు. అలా తయారు చేసిందయితే పెద్దగా ఘాటు కూడా ఉండదంటున్నారు. దాన్ని తాగినా ఆరోగ్యానికి హాని ఉందని చెబుతున్నారు. అయితే అందుకు భిన్నంగా ఇప్పుడు ఘాటు ఎక్కువగా ఉండాలనే ఉద్దేశ్యంతో తయారీదారులు పనికి మాలిన, పనికిరాని వ్యర్ద పదార్ధాలు కలుపుతున్నారు. దీనికి తగ్గట్టి ఏకంగా పొలాలకు వేసే యూరియా కూడా అందులో కలుపుతున్నారు. ఫలితంగా దానిని తాగిన వారంతా వ్యాధుల బారిన పడుతున్నారు. ఎక్కువగా క్షయ, లివరు వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు.

కనిపించని నవోదయం 2.0

రాష్ట్ర ప్రభుత్వం సారా రహిత ఆంధ్రప్రదేశ్‌గా చూడాలనే ఉద్దేశంతో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం చేపట్టింది. యర్రగొండపాలెం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఆ కార్యక్రమం ఆభాసుపాలైంది. అధికారులు తూతూ మంత్రంగా ఒకే రోజు నాలుగైదు గ్రామాలకు వెళ్లి ఫొటోలు దిగి కార్యక్రమాన్ని ముగించి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో యువత నాటుసారా తాగితే జరిగే అనర్థాలు తెలియక దానికి బానిసవుతున్నారు. తక్కువ ధరకే ఎక్కువ సారా లభిస్తుండడంతో తెగ తాగుతున్నారు. వ్యాధుల బారిన పడుతున్నారు.

మరణించే వారి సంఖ్య ఎక్కువే

నాటుసారా బారిన పడి మరణించే వారి సంఖ్యా ఎక్కువగానే ఉంటుంది. సారి ఏడాదిలో 6 నుంచి 10 మంది వరకూ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మరో పది మంది నిషా ఎక్కువై పురుగు మందు తాగో, ఇతర రకాలుగా ఆత్మహత్యలకు పాల్పడుతునానరు. సుమారు 30 మంది వరకూ క్షయ, లివరు వ్యాధుల బారినపడి మృత్యువాత పడుతున్నారు.

జేసీకి వినతి పత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకుడు బాబు

అదనపు రుసుం వసూలును రద్దు చేయండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన సమగ్ర వైద్యశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌లో అదనపు రుసుం వసులును రద్దు చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో డివైఎఫ్ఐ నాయకులు జేసీని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెఎఫ్.బాబు మాట్లాడుతూ ఒంగోలు ప్రభుత్వ సర్వజన సమగ్ర వైద్యశాల, ప్రభుత్వ నర్సింగ్ పాఠశాల, కళాశాల వివిధ పోస్టులను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా నియామకాలకు ఈనెల 3న నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఈనెల 20 చివరి తేదీగా ప్రకటించారన్నారు. ప్రభుత్వ నోటిఫికేష లోనే అభ్యర్థుల నుంచి రూ.500 నుంచి రూ.1,000 వసూలు చేస్తున్నారన్నారు. గతంలో మార్కాపురం ప్రభుత్వం వైద్యశాలకు ఇదే పద్ధతిలో నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులు వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్న తరువాత నోటిఫికేషన్ రద్దు చేశారన్నారు. అభ్యర్థులకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేదన్నారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థుల నుంచి అదనపు రుసుంతో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో జేసీ స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి నిరుద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు టి.నవీన్, వెంకటేష్, రాము, శ్రీధర్ పాల్గొన్నారు

ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగులకు వృద్ధాప్య పెన్షను ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆర్‌టిసిలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను ఇవ్వాలని విశ్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ సూరినేని పోలేరయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ ఆర్‌డిసి బస్టాండ్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలేరయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచించి ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

చెట్ల నరికివేతను ఆపండి

గ్రీవెన్స్‌లో పర్యావరణ పరిరక్షణ సంస్థ ఫిర్యాదు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రోడ్ల విస్తరణ పేరుతో ఒంగోలు నగరంలో చెట్లు నరికివేత చర్యలు నిలుపుదల చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి ఫిర్యాదు చేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ మేరకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం, ప్రసూతి ఆసుపత్రి, హైదరి క్లబ్, కొప్పోలు రోడ్డు తదితర ప్రాంతాల్లో వందల ఏళ్లనాటి చెట్లను నరికి వేస్తున్నట్లు తెలిపారు. చెట్ల నరికి వేతను విరమించుకోవాలని కోరారు. వాల్టా చట్టాన్ని అమలు చేయని అధికారుల పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం భవనం గేట్లు, ఆర్‌డిఒ కార్యాలయం గేట్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రైవేట్ ఫ్లెక్సీల ఏర్పాటు నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యుడు గుర్రం సత్యనారాయణ పాల్గొన్నారు.

మాంటిస్సోరీ పాఠశాల నూతన భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - పొదిలి

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకొని తల్లి, దండ్రులు, కుటుంబానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ అన్నారు. స్థానిక మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశమించే క్రమశిక్షణతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవిస్తూ చదివితే వారిని సమాజంలో గొప్ప పౌరులుగా తయారు చేస్తుందని అన్నారు. ఎంఇఒ ఎం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనం ద్వారా కొత్త విషయాలు నేర్చుకుంటారని అన్నారు. ప్రతి పాఠశాల్లో గ్రంథాలయం ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచే విధంగా యాజమాన్యం శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గత కొన్నేళ్లగా పట్టణంలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ముందుగా పాఠశాల కరెస్పాండెంట్ యు శ్రీనివాసరావు, లక్ష్మి దంపతులు అతిథులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఎంఈఓలు ఎం శ్రీనివాసులురెడ్డి, పి నాగలక్ష్మిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

మాంటిస్సోరీ పాఠశాల యాజమాన్యానికి సన్మానం

పరీక్ష సామగ్రి అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-దర్శి

స్థానిక బాలికోన్నత పాఠశాలలో మానవత డైరెక్టర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఖాదర్ మస్తాన్ అధ్యక్షతన విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన అట్టలు, పెన్నులు సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థినిలు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో, అత్యధిక మార్కులు ఎలా సాధించాలనే అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. మెటీరియల్‌తో పాటుగా ప్రీ ఫైనల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు రాజశేఖరరెడ్డి అందజేశారు. చింతా తిరుపతిరెడ్డి ఫైనల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించే వారికి రూ.3వేలు, రూ..2500, రూ.2000 చొప్పున నగదు బహుమతులు ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో మానవత ఛైర్మన్ దేవతివరప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి గొర్రెపాటి వేణు, డైరెక్టర్స్ పి రాజశేఖరరెడ్డి, సుబ్బారెడ్డి, జె సుశీలమ్మ, సి హెచ్ తిరుపతిరెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ వన్, టు విద్యార్థులకు ఎస్ఎంసి ఛైర్మన్ మూరం మస్తానయ్య ఆధ్వర్యంలో రామసాయి శాండిల్ ప్రాజెక్ట్ అధినేతలు కేత రాఘవరావు, శ్రీనివాసరావు వేసవి సెలవులు వరకు ఉచితంగా మజ్జిగ అందించుటకు ముందుకు వచ్చారు. దాతలను ఎస్ఎంసి ఛైర్మన్ మూరం మస్తానయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగినేని తిరుపతయ్య, పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులు 32 మందికి పాఠశాల పూర్వ విద్యార్థి ముత్యాల నరేష్‌రెడ్డి పరీక్ష అట్టలు, పెన్నులు బహుకరించారు.

వైసిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

వైసిపి అధ్యక్షుడికి సత్కారం

ప్రజాశక్తి-తాళ్లూరు

వైసిపి మండల అధ్యక్షులుగా 2వ సారి నియమితులైన తూము వెంకటసుబ్బారెడ్డి సోమవారం గుంటిగంగ భవాని అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయనను శాలువా, పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమంలో గుంటిగంగా భవాని దేవస్థానం మాజీ ఛైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, అడ్వకేట్, వైసిపి ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పునూరి దేవదానం, లక్కవరం ఎంపిటిసి కోటేసు, పునూరి చిన్ననాగరాజు పాల్గొన్నారు.

ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ బాలయ్య సోమవారం తెలిపారు. కొనకనమిట్ల మండలం తోపాటు పొదిలి, మర్రిపూడి, కనిగిరి, దొనకొండ మండలాల నుంచి ఇక్కడకు వచ్చి ఆపరేషన్లు చేయించుకున్నట్లు తెలిపారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన నగదును బ్యాంక్ అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. వీరితోపాటు మహిళా వైద్యాధికారి డాక్టర్ కె సురేఖ, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటున్న వైద్యాధికారి బాలయ్య

విద్యుత్ అధికారుల దాడులు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 18 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎపి సీపీడీసీఎల్ ఈఈ ఆర్ ఉమాకాంత్ తెలిపారు. విద్యుత్ విజిలెన్స్ అధికారులు 30 బృందాలుగా ఏర్పడి మండలంలో సోమవారం దాడులు నిర్వహించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 18 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి రూ.2.40వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. గృహ వినియోగదారులకు అడిషనల్ డిపాజిట్‌పై ప్రభుత్వం 50శాతం రాయితీస్తున్నట్లు తెలిపారు. గతంలో కిలో వాట్‌కు అడిషనల్ డిపాజిట్ రూ.2200 ఉండగా ప్రస్తుతం రూ.1200 కడితే సరిపోతుందని అన్నారు. కావున గృహ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పామూరు డిఈఈ కృష్ణారెడ్డి, డిపిఈ హేమవతి, ఎఇలు షేక్ రసూల్, జిలాని, నవీన్, మణికంఠ పాల్గొన్నారు.

వివరాలు తెలియజేస్తున్న విద్యుత్ ఇఇ ఉమాకాంత్

పేడ దిబ్బలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

ఇళ్ల మధ్యలో వేస్తున్న పేడదిబ్బలు తొలగించాలని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన ఎర్రగొర్ల సీతారామయ్య ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం సోమవారం అందజేశారు. తమ గ్రామంలో ఇళ్ల మధ్యలో అనేక చోట్ల పేడ దిబ్బలు వేస్తున్నారని, వీటి కారణంగా దుర్వాసన వెదజల్లుతూ దోమలు వ్యాప్తి చెంది ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సంతకాలతో కూడిన పత్రాన్ని కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ఐదు అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు మంజునాథరెడ్డి తెలిపారు.

తహశీల్దారుకు అర్జీ అందజేస్తున్న దృశ్యం

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఎంపిడిఓ ఎల్ బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని పెదగోగులపల్లి సచివాలయాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే సకాలంలో పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి తెలిపారు. సర్వే చేసే సమయంలో అందరూ వెళ్లకుండా ఒకరు సచివాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సర్వే వివరాలు పరిశీలిస్తున్న ఎంపిడిఓ బ్రహ్మయ్య

ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంఎల్ఎ శివప్రసాదరెడ్డి

వైసిపి సంస్థాగత కమిటీలపై చర్చ

ప్రజాశక్తి-దర్శి

వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక ఆఫీసులో అందుబాటులో ఉండి అన్ని మండలాల కమిటీలు, అనుబంధ సంఘ కమిటీలు, దర్శి పట్టణ కమిటీల నిర్మాణంపై నాయకులు కార్యకర్తలతో చర్చిస్తారని తెలిపారు.

అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలో ఎన్ఎస్‌పి కాలనీ ఆవరణలో శ్రీకనకదుర్గ అమ్మవారి 13వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించాయి. ఉదయం 5గంటల నుండి భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కనకదుర్గమ్మ అమ్మవారికి పంచామృతా బిషేకాలు జరిపారు. 9 గంటలకు భజన నిర్వహించి మధ్యాహ్న 12 గంటలకు అన్న వితరణ చేశారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుండి వెలమ సంఘం మహిళలచే కోలాటం ప్రదర్శించారు. నరసారావుపేట కోకిల ఆర్కెస్ట్రాకు చెందిన కళాకారులు పాటకచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.24 లక్షలు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,24,925 ఆదాయం వచ్చినట్లు ఈఓ గిరిరాజు నరసింహ బాబు సోమవారం తెలిపారు. దర్శన టికెట్లు ద్వారా రూ.57,830, లడ్డు ద్వారా రూ.22,550, శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు విరాళాలు రూ.30,029, పంచామృత అభిషేకంకు విరాళంగా రూ.5,116, ఇతర విరాళాలు రూ.9వేలు వచ్చినట్లు చెప్పారు. వీటిలో శాశ్వత అన్నదాన పథకంకు బెంగళూరుకు చెందిన ఎస్ రామచంద్ర, పుష్ప దంపతులు రూ.10వేల విరాళం అందజేసినట్లు చెప్పారు.

ఫీజు పోరుబాటను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-వేమూరు
ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రాయితీలను చెల్లించాలంటూ వైసిపి అధినేత జగన్ చేపట్టిన ఫీజు పోరుబాటలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. విద్యార్థుల ఫీజు రాయితీలు చెల్లిస్తామంటూ హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న ఇంతవరకు విద్యార్థులు ఫీజులు చెల్లించలేదన్నారు. ఫీజులు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థుల ఇబ్బందులను గమనించిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం ఫీజు పోరుబాట ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఫీజులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. 12వ తేదీన జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ఫీజు పోరు బాటలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అశోక్ బాబు పిలుపునిచ్చారు.

చీరాల: ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మున్సిపల్ ఇన్చార్జి చైర్మన్ బొనిగల జేసిన జైసన్ బాబు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చాంబర్లో వైసిపి నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి మేరుగ నాగార్జున పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్చార్జి

యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గణేష్, వైసిపి నాయకులు

కరణం వెంకటేష్ బాబు సూచనలతో 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫీజు పోరు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాను వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇచ్చిన ప్రతి హామీకి గతంలో వైసిపి కట్టుబడి ఆరీతిగా పనిచేసే అందరికీ సంక్షేమ పథకాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే జరిగిన ఎన్నికలలో ఎన్నికలలో అధికారం కోసం సిఎం చంద్రబాబు ప్రజలకు అమలు కానీ హామీలను చెప్పి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అన్ని రంగాల ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలతో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పేరుతో విద్యా వ్యవస్థ అభివృద్ధి చేశారన్నారు. అయితే చంద్రబాబు మాత్రం పేద విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. యువతకు నిరుద్యోగ భృతిని ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం రూ.7200 కోట్లు ఖర్చు అవుతుందన్న ఉద్దేశ్యంతోనే ఆ పథకాన్ని ఇంత వరకు అమలు చేయలేదన్నారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణను ఉప సంహరించుకోవాలని, ప్రభుత్వం అధీనంలోనే మెడికల్ కళాశాలలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యాతం మేరి బాబు, కావూరి రమణారావు, గవిని శ్రీనివాసరావు, కోడూరి ప్రసాద్, వాసిమళ్ల వాసు బాబు, సంగుల జాన్ చిరంజీవి పలువురు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని రేపల్లె నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఇచ్చిన పిలుపు మేరకు 12వ తేదీ బుధవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. గుల్లపల్లిలోని వైసిపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులందరూ పాల్గొని ప్రజలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ త్రైమాసికాలుగా ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన ద్వారా విద్యార్థులకు చెల్లించవలసిన 4600 కోట్లకు పైగా బకాయిలను విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని డాక్టర్ గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొర్రా శ్రీనివాసరావు, యార్లగడ్డ మదనమోహన్, వీసం నాగలక్ష్మి, వెంకటరామిరెడ్డి, కరేటి మధుసూదన్ రావు, నిజాంపట్నం కోటేశ్వరరావు, వంగర భాను ప్రసాద్, లూక్కా బాపనయ్య, కాశీ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొలచనకోటలో ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి-మద్దిపాడు
మండల పరిధిలోని కొలచనకోట గ్రామంలో సోమవారం రాత్రి ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురాం మాట్లాడుతూ మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజలందరినీ ఐక్యం చేసి వాటి పరిష్కారానికి కృషి చేసే విధంగా ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొన్ని దీర్ఘకాలిక సమస్యలు ఉంటాయని, మరి కొన్ని వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలు ఉంటాయని చెప్పారు. ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయిస్తారని ఆ నిధులు మన అభివృద్ధికి కేటాయించాల్సి ఉండగా ఆ విధంగా జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ఉబ్బా వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రఘురాం

'నీడ్ అండ్ డీడ్' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-మార్కాపురం
మార్కాపురం పట్టణంలోని కంభం బస్టాండు సెంటరులో నీడ్ అండ్ డీడ్ సంస్థ ఆధ్వర్యంలో పలువురు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని మార్కాపురం సిఐ పి.సుబ్బారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడంలో ఉన్న తృప్తి మరెక్కడా లభించదన్నారు. దాతృత్వంతో ఆకలి బాధలు తీర్చేందుకు ముందుకు వచ్చిన నీడ్ అండ్ డీడ్ సంస్థ ప్రతినిధులను సిఐ సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమం లో నీడ్ అండ్ డీడ్ అధ్యక్షులు రాజేష్‌కుమార్, ఆదిలక్ష్మి, మార్కాపురం పట్టణ ఎస్ఐ ఎం.సైదు బాబు, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, రాఘవ, బాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం
జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పిఠాపురంలో జరగనున్నాయని, ఈ నెల 14వ తేదీన జరిగే కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గం నుంచి వేలాది కదిలిరావాలని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఇమ్మడి కాశీనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్కాపురం నియోజకవర్గంలోని జన సైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సభా ప్రాంగణంలో డొక్కా సీతమ్మ పేరు మీద 25 వేల మందికి ఉచిత భోజన కార్యక్రమాన్ని మార్కాపురం నియోజకవర్గ జనసేన ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన సైనికులు ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా పనిచేసే వారు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి శాశిరాం సింగ్, జిల్లా కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు, నర్సింహారావు, శ్రీఅల్లూరి పోలేరమ్మ దేవస్థానం ధర్మకర్త మట్టం శ్రీను, మార్కెట్ శ్రీను, కంభం వెంకటరమణారావు, 21, 22వ బూత్ ఇన్‌చార్జిలు పూజ లక్ష్మి, పిన్నెబోయిన లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వర స్వామి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి
మండల పరిధిలోని గూడవల్లిలో మైత్రేయ ఆశ్రమంలో వేంచేసి ఉన్న శ్రీ భువనేశ్వరి సమేత భువనేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన పంచలోహ ఉత్సవ విగ్రహాలను గ్రామస్థుడు గుమ్మడి హరి, పద్మావతి దంపతులు అందించగా వారిచే కళ్యాణాన్ని చావలి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆశ్రమ నిర్వాహకురాలు నిర్మలమ్మ పర్యవేక్షించారు. పురోహితులు మల్లెల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి-పర్చూరు
బ్యాంకులో రుణాలు తీసుకున్న ఎస్‌హెచ్‌జి సభ్యులు సకాలంలో వాయిదాలు సకాలంలో చెల్లించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగ రాజశేఖర్ అన్నారు. సోమవారం బ్యాంక్ ఆవరణలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని బ్రాంచి పరిధిలోని గ్రామ సంఘ సహాయకురాలు లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్నపాలెంలో గ్రూపు సభ్యులు సకాలంలో రుణాలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివోఏలను సత్కరించారు. కార్యక్రమంలో ఏటీఎం రామకృష్ణ సీసీలు ఎం.శ్రీనివాసమూర్తి, జడ్.నరసింహారావు, సంఘాలు వివోఏలు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో జేసీ తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు
జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ సోమవారం మద్దిపాడు మండలంలో పర్యటించారు. ముందుగా గుండ్లపల్లి గ్రోత్ సెంటర్లోని ఓ రైస్ మిల్లును తనిఖీ చేశారు. రికార్డ్ మెయింటైన్ చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. కరెంట్ బిల్లు ఎంత వచ్చిందో చెక్ చేయమని చెప్పారు. అనంతరం మద్దిపాడులోని విజయశ్రీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను పరిశీలించారు. డెలివరీ బాయ్‌లు డ్రెస్సులు వేసుకుంటున్నారా లేదా? గ్యాస్ బాయ్‌లు అధికంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాల్సిన నెంబర్ ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ వెంట సివిల్ సప్లై డిటి రాజ్యలక్ష్మి, సివిల్ సప్లై ఆర్ఐ వంశీ, తహశీల్దార్ సుజన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

వైసిపి ఇంటలెక్చువల్ సెక్రటరీగా బద్రీనాథ్

ప్రజాశక్తి-మార్కాపురం
వైసిపి ఇంటలెక్చువల్ విభాగం సెక్రటరీగా మేడా వెంకటబద్రీనాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కార్యాలయం నుండి అధికారి కంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత వైసిపి ప్రభుత్వంలో ఎంఎస్ ఎంఇ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా బద్రీనాథ్ పనిచేశారు. ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. బద్రినాథ్ వైసిపి పార్లమెంటు సభ్యులు వై.వి.సుబ్బారెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉంటున్నారు. వైసిపి ఇంటలెక్చువల్ రాష్ట్ర విభాగం సెక్రటరీగా బద్రీనాథ్‌ను నియమించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేంద్రియ ఉత్పత్తులు విక్రయిస్తున్న దృశ్యం

సేంద్రియ పంటలతో మేలు

ప్రజాశక్తి-సంతమాగులూరు
సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలను తీసుకుంటే అధిక పోషకాలు లభిస్తాయని ప్రకృతి వ్యవసాయ ఎంటి శిరీష తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సంతమాగులూరు యూనిట్ స్టాఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన, బెండకాయ, దోసకాయ, టమాటా, ఆకుకూరలను ప్రదర్శించారు. ఇలాంటి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని శిరీష తెలిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో ఏల్చూరు, కొమ్మాలపాడు, అడవి పాలెం, పుట్ట వారి పాలెం, మక్కెన వారి పాలెం గ్రామాలలో రైతులు కూరగాయలు, ఆకుకూరలను పండిస్తున్నారన్నారు. ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఇలాంటి ఉత్పత్తులు అమ్మకాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ టు బాజీ, నాగూర్ వలి, ఐసిఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-వేమూరు
యడ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ముక్కాముల వేణుబాబు గారి మావయ్య త్రిపుర నేని శ్రీనివాసులు (94) ఇటీవల అనారోగ్య సమస్యల కారణాలతో మరణించారు. కాగా సోమవారం వారి కుటుంబాన్ని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే చుండూరు మండలం, చుండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుదేటి బాలకృష్ణ రెడ్డి తండ్రిగారు గుదేటి శేషిరెడ్డి(68) ఇటీవల అనారోగ్య సమస్యల కారణాలతో మరణించారు. శశి రెడ్డి కుటుంబాన్ని కూడా ఆనందబాబు పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీదేవి

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల
గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవటం వలన సుఖవంతమైన కాన్పుతో పాటు తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఈపురుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు. సోమవారం మండలంలోని ఈపురుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో పిఎం ఎస్ఎంఎ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, మరియు రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. వేసవికాలంలో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ప్రభుత్వ అందిస్తున్న సదుపా యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పి-4 సర్వే సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-పర్చూరు
పి-4 సర్వేలో సచివాలయ సిబ్బంది సరైన సమాచారాన్ని నమోదు చేయాలని పిటిపిఆర్డి కె.సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని నూతలపాడు-1,2 తిమ్మరాజు పాలెం అన్నంబొట్లవారి పాలెం, ఏదుబాడు, ఇనగల్లు సచివాలయాల్లో పి-ఫోర్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ సర్వే గత మూడు రోజులుగా మండలంలోని గ్రామాల్లో వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గడువు లోపు అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అర్జీదారులతో మాట్లాడుతున్న బాపట్ల ఎస్‌పి తుషార్ డూడి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను గడువు లోపు చట్ట పరిధిలో పరిష్కరించాలని ఎస్‌పి తుషార్ డూడి జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. తమ సమస్యలను నేరుగా ఎస్‌పికి విన్నవించుకున్నారు. ఫిర్యాదు దారులు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించి పరిశీలించి, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని ఎస్‌పి భరోసా కల్పించారు. మొత్తం 89 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్‌పి రామాంజనేయులు, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ : బాధితులకు సత్వర న్యాయం అందించటమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని పోలీసులు సోమవారం నిర్వహించారు. ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ (మీ కోసం) కార్యక్రమంలో 77 ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్‌పి దామోదర్ ఆదేశాల మేరకు అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, పోలీస్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదు దారులు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంఆఇ ఎఎస్‌పి, పోలీస్ అధికారులు ఫిర్యాదులు వివరంగా అడిగి తెలుసుకుని వాటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, సిసిఎస్ సిఐ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సిఐ వై.పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డిఆర్‌డిఎ పీడీ పద్మకు సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



డిఆర్‌డిఎ పీడీ పద్మను సన్మానిస్తున్న జేసీ ప్రఖర్ జైన్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్వయం సహాయక సంఘాల ద్వారా సైనిక వెల్ఫేర్ ఫండ్ కోసం సేకరించిన రూ 10.30 లక్షల చెక్కును డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. పద్మ జిల్లా సైనిక సంక్షేమ అధికారికి సోమవారం అంద జేశారు. ఈ సందర్భంగా సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కోసం కషి చేసిన డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, ఎపిఎంలు, ఎసిలను సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అభినందించారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి- సిఎస్ పురం రూరల్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ ఆరోపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వారిని చైతన్యపరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక రహమత్ నగర్‌లో సోమవారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను సిపిఎం బృందానికి ఏకరువు పెట్టారు. కాలనీలో సైడ్ కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, కట్టలేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ తమ బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని తెలిపారు. యువకులు మద్యానికి బానిసలు అవుతున్నట్లు తెలిపారు. తమ సొంత స్థలంలో రూ.70 వేలతో బేస్‌మట్టం నిర్మించుకుంటే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆబేస్ మట్టాలను కూల్చివేశారని వాపో యారు. ఈ సందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రజల బాగోగులు చూడాల్సిన ప్రభుత్వాలే వారిని ఇబ్బందులకువ గురి చేయడం సరికాదన్నారు. అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షురాలు ఊసా రాజ్యలక్ష్మి, ఎస్.తిరుపతిరెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మయ్య, పి. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ : దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని పలువురు సిపిఎం బందాన్ని కోరారు. ప్రజాచైతన్య యాత్రలో నగర పరిధిలోని కేశవరాజుకుంట, చినమల్లేశ్వరకాలనీ, ఉదయంకాలనీ, బలరాం కాలనీ, మిలటరీ కాలనీ, పొనుగుపాటి కాలనీ, భరత్ కాలనీ,ఎన్‌టిఆర్ కాలనీ, కరుణకాలనీ, భగత్ సింగ్ కాలనీ, గోపాల్ నగర్, తూర్పు క్రిస్టియన్ పాలెం, ధారావారికుంటలో సిపిఎం బృందం పర్యటించింది. తాగునీరు, ఇంటి పట్టాలు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, పాఠశాలల అభివద్ధి తదితర సమస్యలు పరిష్కరం కాలేదని ఆయా కాలనీవాసులు వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం మాట్లాడుతూ కేశవరాజు కుంట లో సైడ్ కాలువలు లేని కారణంగా ఆ ప్రాంతం మొత్తాన్ని మురుగు ఆక్రమించిందని,కే శవరాజు కుంట నుంచి పోతురాజు కాలువ వరకూ మెయిన్ డ్రైయిన్ నిర్మించి అందులో అనుసంధానం చేయాలని యాత్ర బందం డిమాండ్ చేసింది. చిన్న మల్లేశ్వర కాలనీలో పాఠశాలను అభివృద్ధి చేయాలని కోరింది. మోటూరి ఉదయం కాలనీలో స్థానికులు విద్యుత్ బిల్లులు దగ్ధం చేశారు. రోడ్లు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని, ఇంటి పన్నులు వేయాలని కోరారు. కరుణా కాలనీలో సామాజిక భవనం నిర్మించాలని ధర్నా చేపట్టారు. బలరాం కాలనీ, మిలిటరీ కాలనీ, భరత్ నగర్ లోని మురికి కాలువలలో పూడిక తొలగించి, పగటిపూట తాగునీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కబేళ స్థలంలో పిచ్చి మొక్కలు తొలగించి అక్కడ సామాజిక భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. భగత్ సింగ్ నగర్ లో రోడ్లు, సైడ్ కాలవలు నిర్మించాలని స్థానికులు కోరారు. గోపాల్ నగర్ లోని చాకలి కుంటలో పెరిగిపోయిన చిల్ల చెట్లను తొలగించి అభివద్ధి పరచాలని స్థానికులు కోరారు. తూర్పు క్రిస్టియన్ పాలెం లో మూతబడ్డ సంక్షేమ హాస్టలను అభివద్ధిపరిచి తిరిగి ప్రారంభించాలన్నారు. ధారా వారి తోట పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంకణాల రమాదేవి, కల్పన, నగర నాయకులు టి. మహేష్, హుస్సేన్, జి.ఆదిలక్ష్మి, సిహెచ్, వినోద్,సురేష్, విజయమ్మ, టి. గోపి పాల్గొన్నారు.

ఒంగోలులో పోతురాజు కాలువను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

బ్లాక్‌బర్లీ పొగాకును కొనుగోలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జేసీకి అర్జీ అందజేస్తున్న సిపిఎం నాయకులు

బాపట్ల జిల్లా పరిధిలోని అద్దంకి ,పర్చూరు నియోజకవర్గాల్లో రైతులు పండించిన బ్లాక్‌బర్లీ పొగాకు కొనుగోలుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. బ్లాక్‌బర్లీ పొగాకును కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం బందం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ గత ఏడాది రైతులు బ్లాక్‌బర్లీ పొగాకు సాగు చేయగా ఎకరాకు 20 క్వింటాళ్ళ దిగుబడి వచ్చినట్లు తెలిపారు. క్వింటా పొగాకు ధర రూ.15 వేల పలికినట్లు తెలిపారు. పెట్టుబడులు పోనూ ఎకరానికి రూ.1.50లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వైట్‌బర్లీ కూడా ఎకరాకు 18 క్వింటాళ్ల మేర దిగుబడి వచ్చినట్లు తెలిపారు. క్వింటా ధర రూ 18 వేలు పలికినట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి పోనూ 1.50 లక్షల మేర ఆదాయం వచ్చినట్లు తెలిపారు. దీంతో రైతులు ఈ ఏడాది సుమారు 64 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. 30 వేల ఎకరాల్లో బ్లాక్‌బర్లీ సాగు చేశారు. ప్రస్తుతం బ్లాక్ బర్లీ కొనేవారు లేక పోవడంతో దిక్కుతోచని రైతులు స్థితిలో ఉన్నారు. దీంతో స్పందించిన జేసీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.కష్ణమోహన్, జిల్లా కమిటీ సభ్యులు పి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.